వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 308 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|

## తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి (రిటైర్డ్ జడ్జి) కి

## అత్యధిక ఓట్ల మెజార్టీతో బార్ కౌన్సిలర్ గా గెలిపించగలరు



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై చేసిన ఉద్యమంలో నాకు మీ అందరి సహకారం ఏ విధంగా లభించిందో ఏ రీతీలో ఉద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించి మీలో ఒకడుగా ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణాను సాధించుకోవడంలో క్రుతక్రుత్యులం అయ్యిమో అదే రీతిలో న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో కూడా నా వంతుగా విరామం లేని పోరాటం చేస్తానని జూనియర్ న్యాయవాదుల సమస్యలకు పెద్దపీఠవేసి న్యాయవాద ప్రృత్తిలోకి కొత్తరక్తం ఆవశ్యకత ఎంతో అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు సత్వర న్యాయసహాయం నూతన న్యాయవాదులకు పదనిర్దేశం అన్నింటిని సరైన రీతిలో మేళవించి తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులకు ఒక గౌరవమైన స్థానం ఎలా ఉందో దాన్ని అదే రీతిన కొనసాగించడానికి నేను నాక్రృషిని చేస్తానని ప్రమాణపూర్వకంగా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గా నాకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి ఎన్నుకోవాలని కోరుకుంటూ ...

జై తెలంగాణ...

మీ

తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి కి అత్యధిక ఓట్ల మెజార్టీతో బార్ కౌన్సిలర్ గా గెలిపించగలరని మనవి




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 308 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-



## కలిసి పని చేస్తేనే తెలంగాణ
# బలపడుతుంది

### మనం పాలకులం కాదు.. సేవకులం

- రూపాయి అప్పుకూడా పుట్టని పరిస్థితి
- రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు
- సమరం కాదు..సంయమనం కావాలి
- మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం
- ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సీఎం రేవంత్



**హైదరాబాద్, మే 05 ప్రజా స్వేచ్ఛ**
ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా.. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే..

-మిగతా 3 లో



## భారత ఆర్మీ వెబ్‌సైట్లపై
# పాక్ హ్యాకర్ల దాడి

- పెహల్గామ్ బాధితుల ఫోటోలు మార్చేందుకు ప్రయత్నం
- సమర్థవంతంగా తిప్పికొట్టిన భారత్

**న్యూఢిల్లీ మే 05 ప్రజా స్వేచ్ఛ**
భారతీయ సైనిక వెబ్‌సైట్లను పాకిస్థాన్ సైబర్ గ్రూపులు టార్గెట్ చేస్తున్నాయి. దీంతో కొన్ని మిలిటరీ వెబ్‌సైట్లు డౌన్ అయ్యాయి. కొన్ని వెబ్‌సైట్లు ఆఫ్‌లైన్‌లోకి వెళ్లాయి. భారతీయ రక్షణ దళ అధికారులకు చెందిన సున్నితమైన సమాచారాన్ని హ్యాక్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

-మిగతా 3 లో




## ఎన్నికల సమయంలోనే
# రాజకీయాలు

- కేంద్ర,రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి
- రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడిగించాలి
- కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్

**ఆసిఫాబాద్, మే 05 ప్రజా స్వేచ్ఛ**
ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

-మిగతా 3 లో



# విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్

- ట్రంప్ సంచలన ప్రకటన..
- విదేశీ సినిమాల వల్ల హాలీవుడ్ నష్టపోతుందన్న ట్రంప్
- అమెరికన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఈ నిర్ణయం

**అమెరికా ప్రజా స్వేచ్ఛ**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పాలనలో దూకుడు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగుల తొలగింపులు, సుంకాల మోత వంటి సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్న ట్రంప్.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సారి ఆయన సినిమా పరిశ్రమపై పడ్డారు. అమెరికాలో

-మిగతా 3 లో




## మాక్ డ్రిల్స్
# నిర్వహించండి..

- ఈ నెల 7న మాక్ డ్రిల్ నిర్వహణ
- భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలి
- రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచన..


**న్యూఢిల్లీ**
అత్యవసర పరిస్థితుల్లో ప్రజల భద్రతను నిర్ధారించుకునేందుకు ఈ నెల 7న మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని, అత్యవసర సమయాల్లో ఎలా

-మిగతా 3 లో

## అందాలపోటీపై ఉన్న శ్రద్ధ
# రైతులపైనా పెట్టండి

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

- ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి
- ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు




**సిద్దిపేట, మే 05 ప్రజా స్వేచ్ఛ**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని

-మిగతా 3 లో



## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే
# గాడిలో పడుతోంది

- ఉద్యోగాల నియమకాలు..
- కొత్త బస్సులు కొనుగోళ్లు చేశాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్, మే 05 ప్రజా స్వేచ్ఛ**
కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన

-మిగతా 3 లో




# రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

- భూసారాన్ని పెంచితేనే మనుగడ
- ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల

**వికారాబాద్ మే 05 ప్రజా స్వేచ్ఛ**
వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధిక ఉత్పత్తి పేరుతో భూసారం

-మిగతా 3 లో



## తెలంగాణలో
# పలుచోట్ల భూప్రకంపనలు

**హైదరాబాద్**
తెలంగాణలో పలుచోట్ల భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.2 నమోదు అయినట్లు- అధికారులు తెలిపారు. కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో భూమి కంపించినట్లు- సమాచారం అందుతోంది. ఈ భూ ప్రకంపనలు కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల సుల్తానాబాద్

-మిగతా 3 లో

# ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

- ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని హామీ
- మోడీతో రక్షణశాఖ కార్యదర్శి అత్యవసర భేటీ



**న్యూఢిల్లీ, మే 05 ప్రజా స్వేచ్ఛ**
భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ ద్వారా సంభాషించారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని

-మిగతా 3 లో

# సిబిల్ స్కోరు ఆధారంగా రాజీవ్ యువవికాసం లబ్దిదారుల ఎంపిక

కసరత్తు మొదలు పెట్టిన ప్రభుత్వం

సిబిల్ స్కోరు ఆధారంగా లబ్దిదారుల గుర్తింపు




**హైదరాబాద్, మే 05ప్రజా స్వేచ్ఛ**
రాజీవ్ యువవికాసం కింద అందించే రుణాలను జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఈ నెలాఖరుకు లబ్దిదారుల జాబితాను అంటే అర్హుల జాబితాను సిద్దం చేస్తున్నారు. మొదటి విడతలో సుమారు 5 లక్షల మందికి ఈ పథకం ప్రయోజనం అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బ్యాంకు రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ బాగుండాలి. ఇప్పుడు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో రుణం పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్‌ను ప్రధాన అర్హతగా నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే లేదా గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రుణాల దరఖాస్తులకు ముందు సిబిల్ స్కోర్‌ను తప్పనిసరిగా పరిశీలించనున్న బ్యాంకులు, దానికి సంబంధించి ఫీజు కూడా వసూలు చేయనున్నాయి. ప్రతి దరఖాస్తుకు రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. సిబిల్ స్కోర్ వసూలుపై ప్రభుత్వం స్పందించింది. తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మినహాయించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ అంశాన్ని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 16,25,441 దరఖాస్తులలో అత్యధికంగా బీసీల నుంచి 5,35,666, ఎస్సీల నుంచి 2,95,908, ఎస్టీల నుంచి 1,39,112, ఈబీసీల నుంచి 23,269, మైనారిటీల నుంచి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీ-ల నుంచి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 70 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. తుది జాబితా మే నెలాఖరులో అందుబాటులోకి రానుంది. మండల అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి అర్హుల ఎంపిక జరుగుతుంది. తుది జాబితా తయారైన తర్వాత అదే కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తారు.

## మా అన్న ఒత్తిడికి కేంద్రం తలొగ్గింది..

కులగణనకు సర్కారు సై అనడంపై ప్రియాంకాగాంధీ



**న్యూఢిల్లీ మే 05 ప్రజా స్వేచ్ఛ**
వచ్చే జనాభా లెక్కలతోపాటే కులగణన చేపడుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తూనే.. కాంగ్రెస్ పార్టీ కీలక నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. తన సోదరుడు రాహుల్‌గాంధీ ఒత్తిడి కారణంగానే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు అంగీకరించిందని ఆమె వ్యాఖ్యానించారు.కేరళలోని వాయనాడ్ నియోజకవర్గంలో మీడియాతో మాట్లాడుతూ ప్రియాంకాగాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. కులగణన అంశాన్ని తన సోదరుడు రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో లేవనెత్తారని ప్రియాంకాగాంధీ చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. నా సోదరుడు గత ఏడాది ఈ అంశాన్ని ఎత్తుకున్నారు. మళ్లీమళ్లీ ఆయన కులగణన అంశాన్ని ప్రస్తావించారు. కానీ బీజేపీ నాయకులంతా ఆయన ప్రతిపాదనను తోసిపుచ్చారు. ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు కూడా తన ప్రతిపాదనను వ్యతిరేకించారు. పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ ఈ అంశంపై మాట్లాడుతుంటే బీజేపీ నేతలు ఎగతాళి చేశారు.' అని ప్రియాంకాగాంధీ గుర్తుచేశారు. కులగణనకు ససేమిరా అన్ని బీజేపీ ఇప్పుడు దారికొచ్చింది. దేశం మొత్తం కులగణన తప్పనిసరి అనే భావనకు రావడంతో కేంద్రం తలొగ్గింది. ప్రస్తుత పరిస్థితుల్లో కులగణన అవసరం. ఒత్తిడితోనైనా సరే కులగణన చేపట్టేందుకు కేంద్రం అంగీకరించడాన్ని నేను స్వాగతిస్తున్నా. కులగణన చేపడుతామన్న కేంద్రం ప్రకటన తనకు సంతోషాన్నిచ్చింది. ఆ విషయంలో వాళ్లు ఏదైనా చేయనియ్యండి. కానీ ఒక పద్ధతి ప్రకారం చేయాలి. అప్పుడే అసలైన ఫలితాలు బయటికి వస్తాయి.


## పనిచేయని వ్యాక్సిన్.. రేబిస్ సోకి మరో చిన్నారి మృతి..!



**న్యూఢిల్లీ మే 05 ప్రజా స్వేచ్ఛ**
కేరళ లో రేబిస్ వ్యాక్సిన్ పనిచేయక మరో చిన్నారి మరణించింది. కుక్కకాటుకు గురైన ఏడేళ్ల బాలిక రేబిస్ వ్యాక్సిన్ తీసుకున్నప్పటికీ అది సరిగా పనిచేయక రేబిస్ సోకింది. తిరువనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. వివరాల్లోకి వెళ్తే.. కొల్లామ్ జిల్లా లోని కున్నికోడ్ ప్రాంతానికి చెందిన ఏడేళ్ల నియా ఫైసల్ ను కొన్ని రోజుల క్రితం వీధి కుక్క కరిచింది.దాంతో తల్లిదండ్రులు ఆమెకు రేబిస్ వ్యాక్సిన్ ఇప్పించారు. అయినా ఇటీవల బాలిక ప్రవర్తనలో మార్పు రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షల్లో ఆమెకు రేబిస్ పాజిటివ్‌గా తేలింది. చికిత్స పొందుతూ ఇవాళ ప్రాణాలు కోల్పోయింది. అయితే రేబిస్ వ్యాక్సిన్ పనిచేయక చిన్నారులు మరణించడం ఇదే తొలిసారి కాదు. ఈ ఒక్క నెలలోనే ఇది మూడో మరణం. కొన్ని రోజుల క్రితమే మలప్పురం జిల్లాకు చెందిన జియా ఫారిస్ రేబిస్ వ్యాక్సిన్ పనిచేయక వ్యాధి సోకి మరణించింది. అంతకుముందు పతనంతిట్ట జిల్లాకు చెందిన 13 ఏళ్ల బాలిక వ్యాక్సిన్ తీసుకున్నా రేబిస్ బారినపి చనిపోయింది. రేబిస్ వ్యాక్సిన్ పనిచేయకపోవడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వీధికుక్కలను నియంత్రించాలని, సరైన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## కోలుకుంటున్న శ్రీతేజ్

పరామర్శించిన నిర్మాత అల్లు అర్జున్




**హైదరాబాద్, మే 05 ప్రజా స్వేచ్ఛ**
పుష్ప -2 రిలీజ్ రోజున సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్ ను అల్లు అరవింద్ పరామర్శించారు. కొన్ని నెలలుగా ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం శ్రీతేజ్ కొద్దీ రోజుల క్రితం ఆసుపత్రి నుండి డిశార్చ్ అయ్యాడు. అయితే శ్రీతేజ్ పూర్తిగా కోలుకునేందుకు మరి కొన్ని నెలలు పడుతుందని డాక్టర్లు వెల్లడించారు. అదే సమయంలో శ్రీతేజ్ ను రీహాబిలిటేషన్ సెంటర్ కు తరలించారు. ఈక్రమంలో సోమవారం శ్రీతేజ్ ను అల్లు అరవింద్ పరామర్శించారు. పునరావస కేంద్రానికి వెళ్లి డాక్టర్లను కలిసి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ 'శ్రీ తేజ్ కోలుకోవటం కోసం మా కుటుంబం అంతా ఎదురుచూస్తోంది. శ్రీతేజ్ రోజురోజుకు కోలుకుంటున్న విషయం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. శ్రీ తేజ్ చికిత్సకు సహకరిస్తున్నారు అని చెప్పారు డాక్టర్లు. ఇప్పటికే రూ. 2 కోట్లు- శ్రీతేజ్ అకౌంట్ లో డిపాజిట్ చేసాడు అల్లు అర్జున్. త్వరలోనే శ్రీ తేజ్ మనందరి మధ్య సాధారణల పిల్లల్లా ఉంటాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు.

## సైనికులతో బీజేపీ నేత రీల్.. మండిపడిన ప్రతిపక్షం



**న్యూఢిల్లీ మే 05 ప్రజా స్వేచ్ఛ**
బీజేపీ నేత రవీందర్ రైనా, సైనికులతో కలిసి 'రీల్' చేశారు. జమ్ముకశ్మీర్‌లోని మంచు పర్వతాల వద్ద దేశ భద్రత కోసం ఉన్న జవాన్లతో కలిసి ఒక పాటకు అనుగుణంగా రీల్ చిత్రీకరించారు. దీనిని సోషల్ మీడియాలో ఆయన పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు బీజేపీపై మండిపడ్డాయి. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో దేశం దుఃఖిస్తున్న సమయంలో బీజేపీ నేత రవీందర్ రైనా సైనికులతో రీల్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. 'ఈ విషాద సంఘటన పట్ల రవీందర్ రైనాకు ఎలాంటి బాధ లేదని స్పష్టంగా తెలుస్తుంది. బదులుగా, ఆయన దానిని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. సోషల్ మీడియాలో తన ఇమేజ్‌ను పెంచుకోవడంపై దృష్టి సారించారు. ఈ అసభ్యకర ప్రదర్శన బీజేపీ నాయకత్వానికి, ప్రధానమంత్రికి ఆమోదయోగ్యమేనా? సిగ్గుచేటు!' అని ఎక్స్ పోస్ట్‌లో దుయ్యబట్టిందికాగా, శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది కూడా రైనాపై విరుచుకుపడ్డారు. సరిహద్దుల కంటే బీజేపీ నాయకులను రక్షించడమే నిజమైన ప్రాధాన్యతగా కనిపిస్తోందని ఆరోపించారు. 'రీల్ గేమ్ సరిగ్గా సరిపోతుంది. మీకు ఈ రకమైన భద్రత ఉంటే, తప్పకుండా ఒక రీల్ చేయండి. భద్రతా దళాలను ఆ తరువాత సరిహద్దులను కాపాడనివ్వండి. ప్రస్తుతం బీజేపీ నాయకులను రక్షించడమే నిజమైన ప్రాధాన్యత' అని ఎక్స్ పోస్ట్‌లో విమర్శించారు.


## హైదరాబాద్ నగరంలో పలుచోట్ల వర్షం



**హైదరాబాద్ మే 05 ప్రజా స్వేచ్ఛ**
హైదరాబాద్ నగరంలో సోమవారం రాత్రి పలుచోట్ల వర్షం కురిసింది. భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో పలుచోట్ల వర్షం పడింది. సికింద్రాబాద్, చిలకలగూడ, బేగంపేట, అల్వాల్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, మారేడ్‌పల్లి, కాప్రా, కుషాయిగూడ, నాగారం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, సనత్‌నగర్‌లోని పలు చోట్ల వర్షం కురిసింది. వర్షంతో పలువురు వాహనదారులు ఇబ్బందిపడ్డారు. ఇదిలా ఉండగా.. తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. పలుచోట్ల వడగండ్ల వానలు పడుతాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.


## కుటుంబాన్ని కడతేర్చిన కలహాలు

ఇద్దరు పిల్లలకు ఉరేసి..తండ్రి ఆత్మహత్య



**సంగారెడ్డి, మే 05ప్రజా స్వేచ్ఛ**
క్షణికావేశం కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోంది. కలహాల కారణంగా కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోతున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో ఇద్దరు పిల్లలకు ఉరి వేసి తాను ఉరివేసుకుని తండ్రి సుభాష్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఐదు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో ఇంటి ఓనర్ కి స్థానికులు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకుని డోర్ పగలగొట్టి చూడగా కుళ్లిపోయిన స్థితిలో మృతదేహాలు లభ్యమయ్యాయి. భార్య మంజు(35) కి వేరొకరితో వివాహేతర సంబంధం ఉన్నట్టు సమాచారం. ఈ కారణంతో గత కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగు తున్నాయని అరోపణపలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో పిల్లలతో కలిసి సుభాష్(40) ఉంటున్నాడు. మానసిక వేదనకు గురైన సుభాష్ చనిపోవాలని నిర్ణయించుకున్నాడు. కుమారుడు రిథిక్ మర్యాన్(09), కుమార్తె ఆరా(05)కి ఉరివేసి...అనంతరం ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డు. ముగ్గురి మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయం వద్ద భారీ అగ్నిప్రమాదం



**న్యూఢిల్లీ మే 05 ప్రజా స్వేచ్ఛ**
మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మహాకాళేశ్వర ఆలయ సముదాయంలోని శంభ్ ద్వార్ సమీపంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేసేందుకు చర్యలు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా తేల్చారు. అయితే, అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ కమ్ముకుంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# కలసి పని చేస్తేనే తెలంగాణ బలపడుతుంది

వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని.. రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని సూచించారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు- చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు. సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టు-బడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటు-ంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు-, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు. 1

# మాక్ డ్రిల్స్ నిర్వహించండి..

(మొదటి తరువాయి)

స్పందించాలో చెప్పింది. శత్రువులు దాడి చేసిన సమయంలో విద్యార్థులు, యువకులు స్వీయరక్షణతో పాటు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని సూచించింది. పాక్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్రం రాష్ట్రాలకు కీలక సూచనలు చేసింది. భారత్‌పై పాకిస్తాన్ ప్రతీకార దాడులకు పాల్పడొచ్చని అంచనాలున్నాయి. ఈ క్రమంలో హోంమంత్రిత్వశాఖ ముందస్తుగా రాష్ట్రాలను సిద్ధం చేస్తున్నది. దాడి జరిగితే వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై సన్నద్ధత కార్యక్రమాలు చేపట్టాలని, ఎయిర్ రైడ్ హెచ్చరిక సైరెన్ల పనితీరును పరీక్షించాలని, అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. అయితే, పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌ను ముప్పేట దెబ్బకొడుతున్నది. ఇప్పటికే సరిహద్దుల్లో కవ్వింపులకు పాల్పడుతున్నది. అదే సమయంలో క్షిపణి పరీక్షలు చేస్తున్నది. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు ఈ కేంద్రం ఈ సూచనలు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఆయా రాష్ట్రాలను అప్రమత్తంగా ఉండాలని చెప్పిన కేంద్రం.. తాజాగా ఉద్రిక్తతల నేపథ్యంలో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని చెప్పింది. ఈ మాక్ డ్రిల్‌లో ఏదైనా దాడి జరిగితే తమను తాము ఎలా రక్షించుకోవాలో సాధారణ పౌరులు, విద్యార్థులు మొదలైన వారికి శిక్షణ ఇస్తారు. బ్లాకౌట్ కోసం ఏర్పాట్లు స్తారు. అవసరమైతే, శత్రువు ఏ లక్ష్యాన్ని చూడకుండా విద్యుత్‌ని నిలిపివేస్తారు. కీలక కర్మాగాలను, స్థావరాలను గుర్తించకుండా ఏర్పాటు చేస్తారు. ఆదివారం ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్ ప్రాంతంలో 30 నిమిషాల బ్లాక్‌అవుట్ డ్రిల్ నిర్వహించారు. అత్యవసర సంసిద్ధతను పరీక్షించడానికి స్టేషన్ కమాండర్, కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడి ఆదేశాల మేరకు రాత్రి 9 నుంచి రాత్రి 9.30 వరకు నిర్వహించినట్లు ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గుర్జంత్ సింగ్ వివరించారు.

# అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి

(మొదటి తరువాయి)

సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామ ర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదని తెలిపారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయని అన్నారు.

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

(మొదటి తరువాయి)

సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానేప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## రసాయన ఎరువులు వాడకం తగ్గాలి

(మొదటి తరువాయి)

దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు- ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్దరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు- అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు- రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## భారత ఆర్మీ వెబ్‌సైట్లపై పాక్ హ్యాకర్ల దాడి

(మొదటి తరువాయి)

ఆఫీసర్లకు చెందిన లాగిన్ క్రెడెన్షియల్స్, పర్సనల్ డిటేల్స్‌ను పాకిస్థాన్ సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేస్తున్నారు. భారతీయ సైనిక దళాలతో పాటు మనోహర్ పారికర్ ఇన్స్‌టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలసిస్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని హ్యాక్ చేసినట్లు పాకిస్తాన్ సైబర్ ఫోర్స్ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నది.రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆర్మర్డ్ వెహికిల్ నిగమ్ లిమిటెడ్‌కు చెందిన వెబ్‌సైట్‌ను కూడా సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు తెలుస్తోంది. హ్యాక్ అయిన ఆ కంపెనీ వెబ్‌పేజీని ఎక్స్ అకౌంట్‌లో చేసింది ఆ సైబర్ గ్రూపు. ఆర్మర్డ్ వెహికిల్ నిఘమ్ లిమిటెడ్ స్థానంలో పాకిస్తాన్ జెండా, ట్యాంక్ కనిపిస్తున్నాయి. ఆర్మీ ఆఫీసర్లకు చెందిన కొన్ని పేర్లను ప్రచురించారు. అకౌంట్లు హ్యాక్ అయినట్లు కొందరు ఆఫీసర్లకు మెసేజ్‌లు వస్తున్నాయి. మనోహర్ పారికర్ ఇన్స్‌టిట్యూట్‌కు చెందిన 1600 మంది యూజర్ల 10జీబీ డేటాను హ్యాక్ చేసినట్లు సైబర్ నేరగాళ్లు ప్రకటించారు. అయితే ముందస్తు జాగ్రత్తగా ఆర్మర్డ్ వెహికిల్ నిఘమ్ లిమిటెడ్ వెబ్‌సైట్‌ను ఆఫ్‌లైన్‌లో పెట్టినట్లు అధికారులు చెప్పారు. పాకిస్థాన్ చేస్తున్న సైబర్ దాడుల్ని తిప్పికొట్టేందుకు భారతీయ సైబర్ సెక్యూర్టీ నిపుణులు నిత్యం అప్రమత్తంగా ఉంటున్నారు. సైబర్ గ్రూపు HOAX 1337, నేషనల్ సైబర్ క్రూ అనే హ్యాకింగ్ గ్రూపులు జమ్మూలోని ఆర్మీ పబ్లిక్ స్కూళ్ల వెబ్‌సైట్లను హ్యాక్ చేశాయి. పెహల్గామ్ బాధితుల ఫోటోలు మార్చేందుకు ప్రయత్నించారు. అయితే ఆ హ్యాకింగ్ ప్రయత్నాలను భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టింది.

## విదేశీ సినిమాలపై100 శాతం టారిఫ్

(మొదటి తరువాయి)

విడుదల చేసే విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు విధించనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. అమెరికన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.విదేశీ సినిమాల వల్ల హాలీవుడ్ నష్టపోతోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా బయట షూటింగ్ చేసి తమ దేశంలో రిలీజ్ చేసే అన్ని రకాల సినిమాలపై వంద శాతం పన్ను విధిస్తున్నట్లు ప్రకటించారు. అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోందని ఈ సందర్భంగా ట్రంప్ అన్నారు. ఇతర దేశాలు ఒక్కటైన హాలీవుడ్‌ను నాశనం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. దర్శక, నిర్మాతలు, స్టూడియోలను అమెరికా నుంచి దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇందుకోసం అన్ని రకాల ప్రోత్సహకాలను అందిస్తున్నాయన్నారు. ఈ కారణంగా హాలీవుడ్ నాశనమవుతోందని వ్యాఖ్యానించారు. ఇది దేశ భద్రతకు ముప్పుగా ( అభివర్ణించారు. అందుకే విదేశాల్లో నిర్మించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై వంద శాతం సుంకం విధించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖను ఆదేశిస్తున్నట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

(మొదటి తరువాయి)

గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ అనగానే వెనుబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహదారుల కోసం లక్షా 20 వేల కోట్లు- కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డిని కోరారు. నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.

## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

(మొదటి తరువాయి)

ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టు-బడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ సంబంధాలు భగ్గుమన్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీతో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ- అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ- జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీ-వల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ అయ్యారు.

## తెలంగాణలో పలుచోట్ల భూప్రకంపనలు

(మొదటి తరువాయి)

లో వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, జన్నారంలో కూడా భూమి కనిపించినట్లు- తెలుస్తోంది. భూమి ఒక్కసారిగా ప్రకంపించడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటికి పరుగులు తీశారు. అయితే ఆస్థి, ప్రాణ నష్టం లాంటి సంఘటనలు జరగలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సంపాదకీయం

# సమగ్ర పంటల బీమాపై ఆలోచన చేయండి !

అకాల వర్షాలు మరోమారు తెలుగు రాష్ట్రాల రైతులను దెబ్బతీసాయి. పంటచేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బతినడంతో పంటలు నేలకొరిగాయి. రైతులు పెట్టిన పెట్టుబడులు రాక..అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఏలా ఇది జరుగుతున్న తంతే. వరి, బొప్పాయి, మామిడి, మక్కజొన్న తదితర పంటలు ఇలా దెబ్బతింటున్నాయి. అన్నదాతల పంటలసాగు జూదంలా మారింది. పంటలు దండిగా పండితే మద్దతు ధరలు ఇవ్వరు. పంటలు చేతికొస్తాయనుకుంటే వడగళ్లకు నేలరాలుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నష్ట పరిహారం కూడా ప్రహసనంగా మారింది. అధికారులు రావాలి..అంచనాలు వేయాలి...తరవాత అరకొ సాయం అందుతుంది. కొందరికి అదికూడా అందదు. ఇంతటి దౌర్భాగ్యంలో రైతులు ఉన్నా..ఊరడించే పాలకులు సకాలంలో సాయం చేసే చర్యలు తీసుకోరు. నిజానికి సమగ్ర పంటలబీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలి. ప్రీమియం ప్రబుత్వాలే కట్టుకుంటే..రైతులకు పంటనష్టపోయినప్పుడు నూటికనూరు శాతం నష్ట పరిహారం వచ్చేలా చేయాలి. అప్పుడు అన్నదాత నిశ్చితంగా పంటలు సాగుచేస్తారు. సమగ్ర పంటల బీమాతో రైతులను ఆదుకునేలా ప్రణాళికలను అత్యవసరంగా సిద్దం చేయాల్సి ఉంది. మనిషికి, పశు వులకు, వాహనాలకు, ఇళ్లకు బీమా చేస్తున్న పద్దతిలోనే పంటల బీమాకు కూడా ప్రణాళిక చేయాల్సి ఉంది. ఇకపోతే ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించి.. వారంతా ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహిం చడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారక నిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో బీమా వర్తించేలా చూడాలి. పంటనష్ట పోయిన రైతులు ప్రభుత్వం చుట్టూ కాళ్లరిగేలా లేదా..బిచ్చమెత్తుకునే ఉండే పరిస్థితులు పోవాలి. బీమా సొమ్ము దర్జాగా రాబట్టుకునేలా చట్టాలు రావాలి. అప్పుడే అన్నదాత కంటినిండా నిద్రపోగలడు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్ధిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాల వర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు, విలయం సంభవించి నప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పది శాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడంతోనే బీమాకు దూరమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఎప్పుడు ఎలా చెల్లించాలో గ్రామాల వారిగా వ్యవసాయాధికారులు దండోరా వేసి రైతుల దృష్టికి తీసుకుని రావాలి. బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శ కాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది సీజన్‌కు ముందే కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్క జొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు కూడా బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది.

# పొంచి ఉన్న కృష్ణా జలకాటకం

సుప్రీంకోర్టు స్టే ఉన్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్%-%2 తుది తీర్పు(2013)పై గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చేందుకు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సన్నాహాలు చేస్తున్నారు. బేసిన్‌లోని రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధించి తీర్పును గెజిట్ నోటిఫికేషన్ చేయదలచారు. ఇదే జరిగితే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రానికి పంగనామాలు మిగులుతాయి. ఈ నెల ఏడవ తేదీన బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేశారు. వాస్తవంలో కర్ణాటక ఆల్మట్టి జలాశయం నిర్మించిన తర్వాత కృష్ణకు వరద ఆలస్యంగా వస్తోంది. ఈ తీర్పు నోటిఫై జరిగి, ఆల్మట్టి ఎత్తు 525 మీటర్లకు పెరిగితే, ఇంతే సంగతులు. పైగా వర్షాభావ నీటి సంవత్సరాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఈ తీర్పు ద్వారా ఎగువ రాష్ట్రాలు పొందిన లబ్ధికి వ్యతిరేకంగా కొంత చురుకుగా వ్యవహరించారు. కాని రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కేసీఆర్ ఎగువ రాష్ట్రాలు పొందిన లబ్ధి గురించి పట్టించుకోవడం మానేశారు. కేసీఆర్ భావోద్వేగాలు పెంచి పోషించే వ్యూహం రచించి, కృష్ణ నదీ జలాల వాటాల గురించి అవశేష ఆంధ్రప్రదేశ్‌తో వాదులాటకు దిగారు. తుదకు 2020లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బుట్టలో వేసుకొని తిరిగి ఉభయ రాష్ట్రాల మధ్య కృష్ణ నదీ జలాల పంపిణీకి ట్రిబ్యునల్ నియామకం గురించి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందారు. ఈ ప్రతిపాదన కేంద్ర న్యాయశాఖ వద్ద మూడేళ్ల కాలం దస్త్రాలకే పరిమితమవగా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2023 తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఏకంగా ట్రిబ్యునల్ నియామకానికి ఆమోదం తెలిపి, ఆంధ్రప్రదేశ్ గొంతు కోసింది.గమనార్హమైన అంశమేమంటే ఇదే ట్రిబ్యునల్ రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు 2015 నుంచి విచారణ జరుపుతుండగా, 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 కింద అదనపు అంశాలు జోడించి, విధి విధానాలతో విచారణకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం విచారణ జరుపుతున్న ట్రిబ్యునల్ రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు రెండు రాష్ట్రాలు కోరిన 31 అంశాలు పక్కన బెట్టి, తాజాగా కేంద్రం జారీ చేసిన ఆదేశాల మేరకు విచారణ సాగిస్తోంది. ఇదంతా ఎందుకంటే, తాజాగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గైకొంటున్న చర్యలు ఫలిస్తే, రెండు తెలుగు రాష్ట్రాలకూ ప్రమాదం పొంచి ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక లబ్ధి పొందుతాయి. పైగా అదనంగా 258 టియంసిల నికర జలాలు ఎగువ రాష్ట్రాలు తన్నుకుపోతాయి. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల జల వనరులు శాఖ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయడంలోని ఆంతర్యమేమిటి? ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆల్మట్టి ఎత్తు 525 మీటర్లకు పెంచుతామని రైతుల సమావేశంలో ప్రకటించారు. దానికి, కేంద్ర మంత్రి చొరవకు ఏమైనా సంబంధముందా? బచావత్ ట్రిబ్యునల్ తీర్పు కాల పరిమితి ముగిసిన తరువాత 2004లో నియామకమైన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ 2013లో తుది తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర శరాఘాతంగా ఉండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకెక్కింది. సుప్రీంకోర్టు ఈ తీర్పుపై స్టే విధించడంతో కేంద్ర ప్రభుత్వం గెజెట్ నోటిఫికేషన్ నిలుపుదల చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు యథాతథస్థితి కొనసాగుతోంది. అయితే రాష్ట్ర విభజన తర్వాత 2015లో తెలంగాణ కూడా ఈ కేసులో ఇంప్లీడ్ అయింది. గత రెండు మూడేళ్లుగా మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో స్టే వెకేట్ చేయించేందుకు శతవిధాల విఫల యత్నాలు చేశాయి.కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కనీసం షరతులతో ఆల్మట్టి ఎత్తు పెంచుకొనేందుకు అనుమతి ఇవ్వమని సుప్రీంకోర్టును కోరింది. కాని జరగలేదు. ఇప్పుడు తాజాగా కేంద్ర జల శక్తి శాఖ మంత్రి ఏకాభిప్రాయం సాధనకు సమావేశం ఏర్పాటు చేశారు. ఆయనకు ఇప్పుడు ఎందుకు ఈ ఆలోచన వచ్చిందో, దీని వెనుక ఎవరు ఉన్నారో తెలియదు.దేశంలో ఏ నదీ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చినా నదికి ఆఖరుగా ఉండే రాష్ట్రం నీటి ఎద్దడి రోజుల్లో వాడుకొనేందుకు మిగులు జలాలు కేటాయించే సంప్రదాయముంది. వర్షాభావ రోజుల్లో ఆ నీరే గతి. కాని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కృష్ణ నదిలో చుక్క మిగులు నీళ్లు లేకుండా మొత్తం బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య పంపకం చేసింది. మిగులు జలాలు ఉండివుంటే నేడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఈ స్థాయిలో నీటి వివాదాలు ఉండేవి కావు. పైగా క్యారీ ఓవర్ అనే హెడ్ కాకుండా మిగిలిన రెండు రాష్ట్రాలకు కేటాయించిన నీటిని నేరుగా వాడుకొనే అవకాశం కల్పించింది. కనీసం ఇతర రాష్ట్రాలతో సమానంగా ఇంచుమించు కేటాయింపులు లేకుండా కేవలం 38 టీయంసీలు మాత్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఏర్పాటు చేసే సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ కూడా ఏకాభిప్రాయ ప్రకటనను గట్టిగా వ్యతిరేకించవలసి ఉంది. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఇతర జల వివాదాలు ఈ సమిష్టి పోరాటానికి అడ్డు రాకూడదు. ఏకాభిప్రాయ సాధన పేరుతో కేంద్రం ఇతర తాయిలాలతో మభ్యపరిస్తే మాత్రం రెండు రాష్ట్రాల కొంపలు కొల్లేరవుతాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వంశధార ట్రిబ్యునల్ తుది తీర్పు నోటిఫై చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయాలి. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తుది తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఉంది. అలాంటి వివాదాన్ని కోర్టు బయట పరిష్కారానికి పూనుకుంటున్న కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, కేసులున్నా, సుప్రీంకోర్టు స్టే లేని వంశధార ట్రిబ్యునల్ తుది తీర్పు ఎందుకు నోటిఫై చేయలేదో అర్థం కాదు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు నోటిఫై కోసం మహారాష్ట్ర, కర్ణాటక ముఖ్యమంత్రుల స్థాయిలో చర్యలు ఉంటున్నాయి, ఫాలో అప్ చేస్తున్నారు.






# వక్ఫ్ విచారణ నుంచి తప్పుకున్న సీజేఐ

- 15కు విచారణ వాయిదా
- 13న సీజేఐ సంజీవ్ ఖన్నా పదవీవిరమణ
- త్వరలో నూతన సీజేఐగా బీఆర్ గవారు బాధ్యతల స్వీకరణ
- ఆ తర్వాతే ఈ పిటిషన్లపై విచారణ

**న్యూఢిల్లీ మే 05 ప్రజా స్వేచ్ఛ**

వక్ఫ్ సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్లపై విచారణను మే 15న జస్టిస్ బీఆర్ గవారు ధర్మాసనం ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించింది. ఈ నెల 13న ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా పదవీవిరమణ చేయనున్నారు. నూతన సీజేఐగా త్వరలో బీఆర్ గవారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లను నూతన సీజేఐ ధర్మాసనం ఎదుట విచారించాలని సుప్రీంకోర్టు తెలిపింది. వక్ఫ్‌సవరణ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 72 పిటిషన్లు దాఖలయ్యాయి. ఇప్పటికే సర్వోన్నత న్యాయస్థానం ఈ కేసును విచారించింది. ఏప్రిల్ 17న సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సంజరు కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మే 5కి వాయిదా వేసింది. విచారణ సమయంలో చట్టంలోని రెండు వివాదాస్పద నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కేంద్రం హామీ ఇచ్చింది. వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని తెలిపింది. అలాగే, వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించొద్దని కేంద్రాన్ని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. అన్ని రకాలుగా జాగ్రత్తగా పరిశీలించిన తరువాతే వక్ఫ్ సవరణ చట్టాన్ని



రూపొందించినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో వాదనలు వినకుండా ఎలాంటి ఆదేశాలు జారీ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఇందుకు కోర్టును గడువు కోరారు. దీంతో ధర్మాసనం వారం రోజులు గడువునిస్తూ కేసు విచారణను మే 5కి వాయిదా వేసింది. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించొద్దని, వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే ఉండాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. దీనిని వివిధ రాష్ట్రాల్లోని పలు వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో ఆయా వర్గాలు వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు చేశాయి. మరోవైపు ఈ వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పలు రాష్ట్రాల్లో ఆందోళనలు, నిరసనలు సైతం చోటు చేసుకున్నాయి.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**-అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత.**

**-ప్రజావాణి 60ఫిర్యాదులు**

**జగిత్యాల, మే 05 ప్రజా స్వేచ్ఛ**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,



వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డిలతో కలసి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 60 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు జివాకర్ రెడ్డి,శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు ,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే పిర్యాదుల పరిష్కారానికి చర్యలు.

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
-గ్రీవెన్స్ డే కు 10 పిర్యాదులు



**జగిత్యాల, ప్రజా స్వేచ్ఛ**
గ్రీవెన్స్ డే పిర్యాదుల పరిష్కారానికి పోలీస్ శాఖా తరపున తక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# అంబరాన్నంటిన ఫార్మసీ ఆఫీసర్ల సంబరాలు

-ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా పేరు మారుస్తూ ప్రభుత్వం జీవో 71



**జగిత్యాల టౌన్, ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా పేరు మారుస్తూ ప్రభుత్వం జీవో 71 జారీ చేయడంతో తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్టుల సంఘం (టీజీపీఏ) ఉపాధ్యక్షుడు చిలువేరి ఉదయ్ ప్రసాద్, జిల్లా కార్యవర్గం చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ అనూజు కుమార్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ ఫార్మసీ ఆఫీసర్ ఎండి జంషెద్ అలీ, ఫార్మసీ ఆఫీసర్ జిల్లా స్టోర్స్ గిరిధర్, సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ కు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ డాక్టర్ అర్చన లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఫార్మసీ ఆఫీసర్లుగా పేరు మార్చడంపై కృషిచేసిన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్ కు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పేరు మార్పున కు కృషిచేసిన టి జి పి ఏ రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఫార్మసిస్ట్ పేర్లను ఫార్మసీ ఆఫీసర్లుగా మార్చడం అభినందనీయమని వైద్య ఆరోగ్యశాఖ లో ఫార్మసీ ఆఫీసర్ల పాత్ర చాలా కీలకమైనదని కొనియాడారు. వీరిపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. అనంతరం జిల్లాలోని ఫార్మసీ ఆఫీసర్లు కార్యాలయం లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసి ఆఫీసర్ లు రాజా శ్రీనివాస్, జిల్లా నాయకులు షౌకత్ అలీ, భాగ్యలక్ష్మి ,మహేశ్వరి, శ్రీలత , చిరంజీవి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసీ ఆఫీసర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసీ ఆఫీసర్లు, ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

-మాల వారియర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి
-చిరంజీవి ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య డిమాండ్ చేశారు



**మామిళ్ళగూడెం మే 5 ప్రజా స్వేచ్ఛ**
పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఏకపక్ష నిర్ణయాలతో సొంత పార్టీ కార్యకర్తలకు అనర్హులకు కేటాయించకుండా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని చిరంజీవి డిమాండ్ చేశారు. అలా కాకుండా అనర్హులకు ఇస్తే మాల వారియర్స్ మాల మహానాడు తరఫున ఆందోళన నిర్వహిస్తామని వారి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొట్టే నాగేందర్, కొర్లపాటి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయానికి మించి ఏం చేయలేను..

- సహకరించాల్సిన వారే సమరమంటే ఎలా?
- పార్టీల కుట్రలో పావులుగా మారకండి
- మనమంతా కలిస్తేనే ప్రభుత్వం
-సమస్యలుంటే కూర్చుని చర్చించుకుందాం
- ఉద్యోగ సంఘాలనుద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- 'తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్-2025' అవార్డులందజేత






**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల తనను కోసినా ఆదాయానికి మించి ఏమీ చేయలేనని ఆయన వ్యాఖ్యానించారు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసిన వ్యక్తి ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో హాయిగా పడుకున్నారని మాజీ సీఎం కేసీఆర్‌నుద్దేశించి విమర్శలు గుప్పించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలు.. ఇక సమరమే అంటూ హెచ్చరించటం సరికాదని అన్నారు. 'వారి సమరం ఎవరిపై? తెలంగాణ ప్రజలపైనా వారి యుద్ధం%ౌ%?' అని సీఎం ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఓ మీడియా సంస్థ నిర్వహించిన 'తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్-2025' అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగ సంఘాలనుద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకటో తారీఖున్నే జీతాలు ఇస్తున్నందుకు సమరానికి కాలు దువ్వుతున్నారా? అని ప్రశ్నించారు. జీతభత్యాల కోసం ప్రతీనెలా రూ.ఏడు వేల కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. గత పాలకులు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద ఇవ్వాల్సిన రూ.8,500 కోట్లను బకాయి పెట్టి వెళ్లారని వాపోయారు. ఆ విధంగా బకాయి పెట్టిన పార్టీలే, ఇప్పుడు తమ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం పదహారు నెలల కాలంలో రూ.30 వేల కోట్లను రైతుల ఖాతాలకు బదిలీ చేశామని సీఎం గుర్తు చేశారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అని చెప్పి ఆ శాఖకు చెల్లించాల్సిన బకాయిలను పెండింగ్‌లో పెట్టి పోయిందని తెలిపారు. విద్యుదుత్పత్తి కోసం బొగ్గును కొనుగోలు చేసి, సింగరేణికి డబ్బులివ్వకుండా ఎగ్గొట్టారని దుయ్యబట్టారు. ప్రాజెక్టులు కట్టామని చెబుతున్న వారు%ౌ% కాంట్రాక్టర్ల కు బిల్లులు చెల్లించకుండా మొండిచేయి చూపారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారు.. ఇంతకంటే దుర్మార్గం ఇంకోటి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇలాంటి వాస్తవాలన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని ఉద్యోగ సంఘాలకు సీఎం సూచించారు. 'సమస్యలేమైనా ఉంటే పరిష్కరించుకుందాం, కూర్చుని మాట్లాడుకుందాం%ౌ%' అని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వమంటే తామొక్కరమే కాదనీ, అందరూ కలిస్తేనే ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. 'మనం పాలకులం కాదు, సేవకులం%ౌ%మనం ఉన్నది సమరం చేయటానికి కాదు, ప్రజలకు సేవ చేయటానికి అని సూచించారు. ప్రజలపై యుద్ధం చేసిన వాళ్లెవరూ బాగుపడిన దాఖలాల్లేవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే రాజకీయ పార్టీల కుట్రలో పావులు కావద్దంటూ ఉద్యోగ సంఘాలు, వాటి నేతలకు ఆయన హితవు పలికారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన ఉద్యోగులు, సంఘాల నేతలు బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించబోదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేది ఒక కుటుంబం లాంటిదనీ, అందువల్ల దాని పరువును బజారున పడేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్యల ద్వారా తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగిం చొద్దని కోరారు. ఇప్పుడు సమరం కాదు.. సమయస్ఫూర్తి అవసరమని నొక్కి చెప్పారు.

# మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్

**హైదరాబాద్:మే 05 ప్రజా స్వేచ్ఛ**
మిస్ వరల్డ్ 20 25 పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను కోరారు. హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నెల రోజులు సాగనున్న యన్నారు ప్రభుత్వం స్పాన్సర్ చేస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల వల్ల హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగు తుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

హైదరాబాద్ నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనుండటంతో తెలం గాణ పర్యాటక రంగానికి కొత్త ఊపు వచ్చినట్లయిం ది. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ టూరిజంను ప్రమోట్ చేసేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హైదరాబాద్ నగరంతో పాటు పలు జిల్లాలోని పర్యాటక ప్రదే శాలను ప్రచారం చేసేందుకు ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది.






**పర్యాటక కేంద్రాలను సందర్శించనున్న అందాలభామలు**
రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిం చనున్నారు. దీంతొ ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. ప్రపంచ అందాల భామల రాకతో దేశీయ పర్యాటకుల తో పాటు విదేశీ పర్యాట కులను తెలంగాణ పర్యా టక ప్రాంతాలకు పెద్ద ఎత్తు న ప్రచారం లభించనుంది. దీనివల్ల తెలంగాణ పర్యాటక వృద్ధితో కల్పనకు ఊతం ఇచ్చినట్లవుతుందని పర్యాటక శాఖ అధికారులు చెబుతున్నారు.

# వడదెబ్బతో ఇద్దరు మృతి

**ఖమ్మం/ పెద్దకొత్తపల్లి మే 05 ప్రజా స్వేచ్ఛ**
ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల రోజువారీ కూలీకి వెళ్లే కూలీలు ఇద్దరు వడదెబ్బకు గురై సోమవారం మృతిచెందారు. ఈ ఘటనలు ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో జరిగాయి. ఖమ్మం కైకొండాయి గూడెం ప్రాంతానికి చెందిన బొల్లపు శ్రీనివాస్ రెడ్డి(47) బల్లెపల్లి ప్రాంతంలో ఉన్న ప్రయివేటు యుపీవీసీ ఇండిస్ట్రీలో రోజువారీ కూలీ పనికి వెళ్తాడు. సోమవారం పనికి వెళ్లి సొమ్మసిల్లి పడిపోయాడు. స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పతికి తరలించారు. వడదెబ్బ తగలడం వల్ల మూడ్రోజులుగా వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ రెడ్డి సోమవారం తెల్లవారుజామున మృతిచెందినట్టు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని సీపీఐ(ఎం) ఖానాపురం హవేలీ కార్యదర్శి




దొంగల తిరుపతిరావు పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు.

**ఉపాధి కూలీ మృతి**
నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని ఆదిరాలె గ్రామానికి చెందిన మోల్కలపల్లి నరసమ్మ(50) ఉపాధి హామీ పనులకు వెళ్లింది. రోజు మాదిరిగానే ఈనెల 3వ తేదీ పనికి వెళ్లింది. ఈ క్రమంలో ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురైంది. మండల కేంద్రంలోని అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్టు కుటుంబీకులు తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూభారతి చట్టం

### -రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జి.చిన్నారెడ్డి




**ప్రజా స్వేచ్ఛ మే 05 గోపాల్ పేట ప్రతినిధి**
గోపాల్ పేట మండల్, జయన్న తిరుమలాపురం గ్రామం, నందు నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సు (పైలెట్ ప్రాజెక్టు) కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొనడం జరిగింది. డా.జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ గోపాల్ పేట మండలంలో జయన్న తిరుమలాపురం గ్రామాన్ని భూ భారతి చట్టం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రెవిన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి డాక్టర్.జి.చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.భారతదేశంలో భూ పంపిణీ కార్యక్రమం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో అమలు చేశారని గుర్తు చేశారు.అందుకే ఈనాటి వరకు దేశ ప్రజలు ఇందిరా గాంధీ ని గుర్తుపెట్టుకున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవడం జరిగిందని అన్నారు.పాస్ పుస్తకంలో ఏదైనా తప్పులు జరిగితే సరిదిద్దుకునేందుకు ధరణిలో ఎలాంటి అవకాశం ఉండేది కాదని తెలిపారు.అధికారులు తప్పు చేస్తే చేసిన తప్పును సరిదిద్దేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు రైతుల భూ సంబంధిత సమస్యలనుపరిష్కరించేందుకు భూభారత్ చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు భూ భారతి చట్టంలో రూపాయి ఖర్చు లేకుండా తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు,ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ అక్కడ కూడా న్యాయం జరగకుంటే సి.సి ఎల్. ఏ లేదా ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసుకునే అవకాశం భూ భారతి లో కల్పించడం జరిగిందని వివరించారు.భూమి రిజిస్ట్రేషన్ చేయిస్తే ముందుగా సర్వే చేయించి భూమి పట్టాను పాస్ పుస్తకంలో ముద్రించడం జరుగుతుంది.ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా భూ సమస్యలను పరిశీలించి రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని వెల్లడించారుకార్యక్రమంలో వనపర్తి జిల్లా ఆర్డీవో సుబ్రహ్మణ్యం,గోపాల్ పేట్ తాసిల్దార్ తిలక్ రెడ్డి,గోపాల్ పేట్ స్పెషల్ ఆఫీసర్ రాజు,మండల్ రెవెన్యూ అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే జిఎంఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు

### ఎండి.అంజాద్ అలీ టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి



**ప్రజా స్వేచ్ఛ మే 05 మధునపూర్ ప్రతినిధి**
మదనపురం గ్రామంలో ఆదివారం రోజు, జనహృదయనేత,పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి జనహృదయనేత, ప్రియతమ నాయకుడు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా,రామన్ పాడు గ్రామ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా అంజాద్ అలీ మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నట్లు జియంఆర్ పేదల ఆపద్బాంధవుడుగా నియోజకవర్గ పరిధిలో ప్రతి కుటుంబానికి పెద్దన్నయ్యగా అండగా నిలుస్తున్నాడు అని అన్నారు. ఆయన సేవా స్వభావాన్ని గమనించిన దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో ఈ నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు. ఎన్నికల సమయంలోనే ప్రజలకు సాయం చేసి ఓట్లను వేయించుకునే నాయకులను చూసే ఈ రోజుల్లో, దేవర్కద్ర ఏ ఆపద వచ్చినా నేనున్నానని జిఎంఆర్ అండగా నిలుస్తూ వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఏ గ్రామంలోని ఏ ఆపద వచ్చిన, పేదలను ఆర్థికంగా ఆదుకుంటూ పెద్దన్నయ్యగా అండగా నిలుస్తున్నందుకు, అలాంటి మంచి మనసు ఉన్న వ్యక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం నిజంగా నా అదృష్టమని ఎండి. అంజాద్ అలీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజలకు గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ఎండి. అంజాద్ అలీ టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి, నారాయణరెడ్డి (మాజీ సర్పంచ), ఖదీర్ (గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు),ఈట రంగన్న, కరీం,దేవిరెడ్డి,తెలుగు సవరన్న, కుమ్మరి వెంకటన్న, సత్యం గౌడ్, నరసన్న, కిషోర్ రెడ్డి, కృష్ణారెడ్డి, నందు నాయక్, తెలుగు ఆంజనేయులు, వాకిటి వెంకటేష్, కుమ్మరి అంజి, హుస్సేన్,చింతల్, ఒగ్రం నాయక్,సీతయ్య నాయక్,శివ శంకర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి,



**ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ లింగంపల్లి- భేల్ వద్ద 172. 5 కోట్ల రూపాయలతో 1.65 కిలోమీటర్ల ఫ్లై ఓవర్ ను ముఖ్య అతిథులుగా కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఆరోగ్య మరియు వైద్య కాబినెట్ మంత్రి దామోదర రాజ నరసింహ,చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఆర్ & బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవాదాయ & అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎంఎల్సీ అంజి రెడ్డి , శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ , పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి,ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,సీనియర్ నాయకులు రవీందర్ రావు, కొండల్ రెడ్డి,యాదా గౌడ్,కే రాంచందర్, రవి యాదవ్, గోపాల్ యాదవ్,రాజ్ కుమార్,మహేష్,మల్లేష్, పవన్,నటరాజ్,తదితర డివిజన్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బేరి రామచందర్ యాదవ్





**ప్రజా స్వేచ్ఛ మే 05 శేరి లింగంపల్లి ప్రతినిధి**
గచ్చిబౌలి డివిజన్ నియర్ గుల్ మోర్ పార్క్ కాలనీ డొమినోస్ బిల్డింగ్ 3 అంతస్తు ఐ కాన్స్ జిమ్ ప్రోప్రైటర్ కె సాయికిరణ్ యాదవ్ ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం,బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి ప్రతి ఒక్కరు ప్రతిరోజు వ్యాయామం చేయాలి అని అన్నారు కార్యక్రమంలో బంజారా మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ కాలనీ కే నరసింహ యాదవ్,కే విట్టల్ యాదవ్,కే యాదయ్య యాదవ్, కే రాము యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, బెస్త అంజయ్య, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రోప్రైటర్ సాయికిరణ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు మునుముందు ఇంకా వ్యాపార రంగంలో ముందుకు రావాలని అభివృద్ధి సాధించాలని ఆశీర్వదించారు ఐ కాన్స్ జిమ్ ప్రోప్రైటర్ కే సాయి కిరణ్ యాదవ్ సంప్రదించవలసిన సెల్ ఫోన్ నెంబర్ 8096922264,8686480906,9573416183

# ఆర్ ఎం పీ లు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి






**ప్రజా స్వేచ్ఛ మే 05 కుబీర్ ప్రతినిధి**
గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్సలు చేస్తున్న ఆర్ఎంపిపీ ఎంపీలు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు మోహన్ సూచించారు, సోమవారం కుబీర్ మండల కేంద్రంలో నర్సింగ్ అసిస్టెంట్ కోర్సును పూర్తి చేసుకున్న ఆర్ఎంపీలకు సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమంలో మాట్లాడారు, ప్రభుత్వ నిబంధనల అనుసరించి ప్రథమ చికిత్సలు అందించాలని సూచించారు, ప్రస్తుతం ఇకనైనా ఆర్ఎంపీలను గుర్తించి శిక్షణ అందించాలని తెలిపారు, భారత ప్రభుత్వ రంగ సంస్థ సాక్ష్యం స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 20 మందికి 6 నెలల కాలంగా శిక్షణ అందించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో సాక్ష్యం తెలంగాణ ఇంచార్జ్ సౌజన్య, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి గంధం పోశెట్టి, కుబీర్ మండల అధ్యక్షులు శంకర్,జిల్లా సమన్వయకర్త మన్య గంగాధర్ తదితరులు పాల్గొన్నారు,


# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



**ప్రజా స్వేచ్ఛ మే 05 వలిగొండ ప్రతినిధి**
శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులు తక్కువ మార్కులు వచ్చినవారికి ప్రత్యేక వేసవి కోచింగ్ తరగతులు నిర్వహించాలని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి భీమ్ సింగ్ ఆదేశించారు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సంసిద్ధం చేస్తున్నామని అన్నారు ఫెయిల్ అయిన విద్యార్థులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హాజరుకావాలని సూచించారు ప్రత్యేక తరగతులకు హాజరు కాలేనటువంటి విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులు బోధించబడునని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత్ కుమార్ తెలిపారు.

# నీటి సమస్యపై వాటర్ వర్క్స్ మేనేజర్ ను కలిసిన రాజరాజేశ్వరి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**ప్రజా స్వేచ్ఛ మే 05 శేరి లింగంపల్లి ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని నీటి సమస్యలపై ఆ కాలనీ అధ్యక్షులు విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్కు ఫిర్యాదు చేశారు అనంతరం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కాలనీలోని నీటి సమస్య ఎక్కువగా ఉందని లో ప్రెజర్ వాటర్ సప్లై అవుతుందని ఎండాకాలం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు, కాలనీ అధ్యక్షులు విజయ్ కృష్ణ మాట్లాడుతూ ఈ సమస్యపై వాటర్ వర్క్స్ అధికారులు సానుకూలంగా స్పందించారని 15 రోజుల్లో కాలనీలోని నీటి సమస్యను తీరుస్తామని అధికారులు హామీ ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విజయ్ కృష్ణ జనరల్ సెక్రటరీ మధు ముదిరాజ్, సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, ఆర్గనైజర్ సెక్రెటరీ విశ్వేశ్వర రావు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## తగ్గిన ధరలకు బ్రేక్..
## మళ్లీ పుంజుకున్న బంగారం, తగ్గిన వెండి ధరలు



దేశవ్యాప్తంగా గత వారం భారీగా పడిపోయిన ధరలకు బ్రేక్ పడింది. ఈ వారం మళ్లీ పెరుగుదల ట్రెండ్ వచ్చేసింది. ఈ క్రమంలోనే నేడు (మే 5, 2025) బంగారం ధరలు మళ్లీ పెరిగాయి సోమవారం మార్కెట్ మొదలైన నేపథ్యంలో బంగారం ధరలు ఊపందుకున్నాయి. అదే సమయంలో వెండి ధరలు భారీగా తగ్గడం విశేషం. ఈ నేపథ్యంలో మే 5, 2025న 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,750కి చేరుకుంది. ఇది మునుపటి రోజుతో పోలిస్తే రూ. 20 ఎక్కువ. ఇక 100 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ. 8,77,500గా ఉంది. ఇక 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 22 పెరిగింది. ఈ క్రమంలో 100 గ్రాముల ధర రూ. 9,57,300కు చేరుకుంది.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

బంగారం ధరలు పెరుగుతుంటే, వెండి ధరలు మాత్రం భారీగా తగ్గాయి. ఈ క్రమంలో మే 5న కేజీ వెండి ధర రూ. 1000 తగ్గి రూ.97,000కు చేరుకుంది. ఈ క్రమంలో హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి రేటు రూ.108,000కు చేరుకోగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరులో రూ.97,000గా ఉంది. మరోవైపు చెన్నై,కేరళ, భువనేశ్వర్?లో మాత్రం రూ.108,000గా ఉంది.

**ప్రధాన నగరాల్లో బంగారం ధరలు**


ఈ క్రమంలో చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 87,750గా ఉంది. ఢిల్లీలో మాత్రం ధర కాస్త ఎక్కువగా రూ. 87,900గా కలదు. అదే విధంగా, 24 క్యారెట్ బంగారం ధర ఈ నగరాల్లో 10 గ్రాములకు రూ. 95,730గా ఉంది. ఇదే సమయంలో పాట్నా, సూరత్?లో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.95,780గా ఉండగా, 22 క్యారెట్ పసిడి ధర రూ.87,800గా ఉంది.

**గత రోజుల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..**

మే 4, 2025 ఆదివారం రోజు బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. 22 క్యారెట్ ధర గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 87,550 కాగా, 24 క్యారెట్ పసిడి ధర 10 గ్రాములకు రూ. 95,510గా ఉంది. మే 2న మాత్రం 22 క్యారెట్ రూ. 20, 24 క్యారెట్ రూ. 22 తగ్గాయి. మే 1 రోజు మాత్రం అతిపెద్ద పతనం కనిపించింది. 22 క్యారెట్ రూ. 200, 24 క్యారెట్ రూ. 218 తగ్గాయి. ఏప్రిల్ 30 నాడు కూడా 22 క్యారెట్ రూ. 5, 24 క్యారెట్ రూ. 6 తగ్గాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

### సెన్సెక్స్ 300 పాయింట్లు జంప్..





దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ రంగంలో తప్పా మిగతా అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,661.62 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. చివరి వరకు అదే జోరును కొనసాగించాయి. ఈ క్రమంలో ఇంట్రాడేలో సెన్సెక్స్ 80,657.71 పాయింట్ల కనిష్ఠానికి చేరగా.. అత్యధికంగా 81,049.03 పాయింట్లకు పెరిగింది. చివరకు 294.85 పాయింట్ల లాభంతో 80,796.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 114.45 పాయింట్లు పెరిగి.. 24,461.15 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2462 షేర్లు లాభాలను నమోదు చేశాయి.మరో 1404 షేర్లు పతనం కాగా.. 171 షేర్లు మారలేదు. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒక శాతం కంటే ఎక్కువ పెరిగాయి. బ్యాంకింగ్ మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ఆటో, పవర్, ఎనర్జీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్, గ్యాస్ ఒక్కొక్కటి ఒకశాతం పెరిగాయి. నిఫ్టీలో అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం అత్యధికంగా లాభపడ్డాయి. కొటక్ మహీంద్రా బ్యాంక్, ఓఎన్‌జీసీ, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బీఐ నష్టపోయాయి.

## మహీంద్రా సత్తా... క్యూ4లో 21.85 శాతం లాభాల వృద్ధి

**ముంబయి**

దేశీయ ఆటో దిగ్గజం మహీంద్రా మహీంద్రా (M&M) 2024-25 ఆర్థిక సంవత్సరం (FY25) నాలుగో త్రైమాసికంలో (Q4) గణనీయమైన పనితీరు కనబరిచింది. స్టాండ్‌అలోన్ నికర లాభం 21.85 శాతం పెరిగి రూ.2,437.14 కోట్లకు చేరగా, గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.2,000.07 కోట్లుగా ఉంది. అయితే, మునుపటి త్రైమాసికంతో (Q3) పోలిస్తే లాభం 19 శాతం తగ్గి రూ.2,964.31 కోట్ల నుంచి ఈ స్థాయికి చేరింది.



**ఆదాయంలో గణనీయమై న పెరుగుదల**

నాల్గవ త్రైమాసికంలో స్టాండ్‌అలోన్ ప్రాతిపదికన ఆపరేషన్స్ నుంచి ఆదాయం 25 శాతం వృద్ధి చెంది రూ.31,353.40 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ ఆదాయం రూ.25,182.82 కోట్లుగా నమోదైంది. అయితే, మునుపటి త్రైమాసికంతో పోలిస్తే ఆదాయం 3 శాతం స్వల్ప వృద్ధిని మాత్రమే సాధించింది.

సంవత్సర ఫలితాల సారాంశం

పూర్తి ఆర్థిక సంవత్సరం నికర లాభం 11 శాతం పెరిగి రూ.11,854.96 కోట్లకు చేరింది, గత ఆర్థిక సంవత్సరం (FY24) లో ఇది రూ.10,642.29 కోట్లుగా ఉంది. స్టాండ్‌అలోన్ ఆపరేషన్స్ నుంచి ఆదాయం 18 శాతం వృద్ధితో రూ.1,16,483.68 కోట్లకు చేరగా, FY24లో ఇది రూ.99,097.68 కోట్లుగా నమోదైంది.


**డివిడెండ్ సిఫార్సు**

కంపెనీ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.25.30 డివిడెండ్‌ను సిఫారసు చేసింది, ఈ షేరు ముఖ విలువ రూ.5.

4 ముఖ్య వివరాలు
- ఆపరేషన్స్ ఆదాయం: రూ.31,353.40 కోట్లు
- నికర లాభం: రూ.2,437.14 కోట్లు
- షేరుకు ఆదాయం (EPS): రూ.20.30 (బేసిక్), రూ.20.24 (డైల్యూటెడ్)

# స్పోర్ట్స్

## ఆ ముగ్గురు చాలా టఫ్..
## నేను ఎదుర్కొన్న కష్టమైన బౌలర్లు వీళ్లే..!



ప్రపంచ క్రికెట్‌లో రికార్డుల వీరుడిగా పేరొందిన విరాట్ కోహ్లీ ఐపీఎల్ 18వ ఎడిషన్‌లో దంచికొడుతున్నాడు. వరల్డ్ క్లాస్ బౌలర్లను సైతం ఉతికేస్తూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ను ప్లే ఆఫ్స్ దిశగా అడుగులేయిస్తున్నాడు. సమయాన్ని బట్టి గేర్ మార్చి ఆడుతున్న విరాట్ ఐపీఎల్‌లో బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారాడు. అలాంటిది తనను అంతర్జాతీయ క్రికెట్‌లో భయపెట్టిన బౌలర్లు ఉన్నారంటున్నాడు కోహ్లీ. ఈ విషయాన్ని అతడు ఆర్సీబీ బోల్డ్ డైరీస్‌లో ఈమధ్యే వెల్లడించాడు.ఐపీఎల్ 18వ సీజన్‌లో రెచ్చిపోయి ఆడుతున్న విరాట్ కోహ్లీ చిట్‌చాట్‌లో భాగంగా ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. మీరు ఎదుర్కొన్న కష్టమైన బౌలర్ ఎవరు అనే ప్రశ్నకు అతడు మూడు సమాధానాలు చెప్పాడు. అవును.. మూడు ఫార్మాట్లలో తనకు ముగ్గురు సవాల్ విసిరారని చెప్పాడీ రన్ మెషీన్. 'నా సుదీర్ఘ కెరియర్‌లో ఎందరో బౌలర్లు నాకు సవాల్ విసిరారు.అయితే.. వాళ్లలో కొందరు మాత్రమే నన్ను చాలా ఇబ్బంది పెట్టారు. కొన్నిసార్లు భయపెట్టారు కూడా. టెస్టుల విషయానికొస్తే ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడం కష్టంగా అనిపించేది. టీ20ల్లో సునీల్ నరైన్ చాలా టఫ్ బౌలర్. 15 ఏళ్లుగా అతడిని గమనిస్తున్నా. కానీ, ఇప్పటికీ అతడి బౌలింగ్ నాకు అంతుచిక్కడం లేదు. ఇక వన్డేల్లో శ్రీలంక దిగ్గజం లసిత్ మలింగ, అఫ్గనిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్‌లను ఎదుర్కోవడం కష్టంగా తోచేది' అని కోహ్లీ తెలిపాడు.

**వరల్డ్ కప్ విజేతగా వీడ్కోలు**

ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడైన విరాట్ కోహ్లీ నిరుడు వరల్డ్ కప్ విజేతగా పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే.. ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్ అందించాలనే కసితో ఆడుతున్న కోహ్లీ.. 18వ ఎడిషన్ 11 మ్యాచుల్లో 505 పరుగులు చేశాడు. ఇందులో 7 అర్ధ శతకాలు ఉన్నాయి. విరాట్‌తో పాటు టాపార్డర్, బౌలర్లు నిలకడగా రాణిస్తుండడంతో బెంగళూరు 8 విజయాలతో పాయింట్ పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.

## కోటి ఇవ్వకుంటే చంపేస్తాం..
## షమీకి బెదిరింపు ఈమెయిల్..!




ఈ మధ్య కొందరు సెలబ్రిటీలు, క్రికెటర్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారు. టీమిండియా కోచ్ గౌతం గంభీర్ కు ఒక ఆకతాయి ఈమెయిల్ పంపి.. భయపెట్టాలని చూశాడు. తాజాగా భారత జట్టు పేసర్ మహ్మద్ షమీ కి కూడా బెదిరింపు ఈమెయిల్ ఒకటి వచ్చింది. రూ. 1 కోటి ఇవ్వకుంటే చంపేస్తామని స్పీడ్‌స్టర్‌ను డిమాండ్ చేశాడు ఆ వ్యక్తి.

షమీని భయపెట్టి డబ్బులు రాబట్టాలని చూసిన వ్యక్తి పేరు రాజ్‌పుత్ సింధార్ . అతడు మే 4 ఆదివారం సాయంత్రం సమయంలో ఈమెయిల్ ద్వారా బెదిరిస్తూ రూ. 1 కోటి డిమాండ్ చేశాడు. దాంతో, భయాందోళనకు గురైన షమీ సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో, అమ్‌రోహాలోని పోలీసులు రాజ్‌పుత్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైబర్ సెల్ విభాగం సమన్వయంతో కేసును విచారిస్తున్నపోలీసులు షమీని బెదిరించిన రాజ్‌పుత్‌ను కర్నాటకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతడిని కస్టడీలోకి తీసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు.


**వికెట్ల వేటలో డల్**

రెండేళ్ల క్రితం వన్డే వరల్డ్ కప్‌లో నిప్పులు చెరిగిన షమీ గాయం కారణంగా ఏడాదికి పైగా ఆటకు దూరమయ్యాడు. ఈమధ్యే ఫిట్‌నెస్ సాధించిన ఈ స్పీడ్‌స్టర్ ఐపీఎల్ 18వ సీజన్‌లో తేలిపోతున్నాడు. 16వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ప్రధాన పేసర్‌గా పవర్ ప్లేలో వికెట్ల వేట కొనసాగించిన ఈ పేస్ గన్ నిరాశపరుస్తున్నాడు. ఇప్పటివరకూ సన్‌రైజర్స్ హైదారబాద్‌కు ఆడిన 9 మ్యాచుల్లో 8.63 ఎకానమీతో షమీ 6 వికెట్లు తీశాడంతే. అత్యుత్తమ ప్రదర్శన 4-11.

## వర్షం కారణంగా మ్యాచ్ రద్దు..
## సన్‌రైజర్స్‌కు నో ప్లే ఆఫ్స్ ఛాన్స్



హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షం కారణంగా ఐపీఎల్ మ్యాచ్ రద్దయింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఢిల్లీ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. అయితే తొలి ఇన్నింగ్స్ పూర్తయిన తర్వాత హైదరాబాద్‌లో భారీ వర్షం మొదలైంది. దాదాపు గంట పాటు ఏకధాటిగా కురిసింది. ఆ తర్వాత వర్షం తగ్గినప్పటికీ మైదానం పూర్తిగా తడిసిపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేశారు.మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ప్లే ఆఫ్స్ నుంచి నిష్క్రమించింది. అంతకు ముందు ప్లేఆఫ్స్ రేసులో ముందుకెళ్లాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ తడబడింది. పూర్తిగా బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై ఢిల్లీ టాపార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. బంతిని టచ్ చేస్తే అవుట్ అవుతామని భయపడ్డారు. తొలి ఐదుగురు బ్యాటర్లలో ఒక్కరూ కూడా పది పరుగులు దాటి చేయలేకపోయారు. అయితే చివరి బ్యాటర్లు కీలక పరుగులు చేయడంతో ఢిల్లీ చెప్పుకోదగ్గ స్కోరు సాధించింది.టాస్ గెలిచిన సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఢిల్లీ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. బౌలింగ్‌కు మద్దతుగా నిలిచిన ఉప్పల్ పిచ్‌పై సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ నిప్పులు చెరిగాడు. కరుణ్ నాయర్, డుప్లెసిస్, అభిషేక్ పోరెల్‌ను పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్‌ను ఉనద్కత్, అక్షర్ పటేల్‌ను హర్షల్ పటేల్ అవుట్ చేశారు. దీంతో 29 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన సన్‌రైజర్స్‌ను అషుతోష్ శర్మ (41), ట్రిస్టన్ స్టబ్స్ (41) ఆదుకున్నారు. విప్రాజ్ నిగమ్ (18) కూడా కీలక పరుగులు చేశాడు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 133 పరుగులు చేయగలిగింది.




# ఓటీటీలోకి సిద్ధు జొన్నలగడ్డ జాక్ మూవీ..

## స్ట్రీమింగ్ ఎప్పుడు, ఎక్కడంటే..?

యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్‌లైన్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతనెల 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. మే 8వ తేదీన ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా సౌత్ ఎక్స్ ఖాతాలో తాజాగా పోస్ట్ పెట్టింది.డీజే టిల్లుతో యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ . ఆ తర్వాత టిల్లు స్క్వేర్ మూవీతో మరో హిట్ అందుకున్నాడు. ఈ రెండు సినిమాల తర్వాత సిద్ధు జొన్నలగడ్డ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం జాక్ . బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్ట్ చేశాడు. బేబి సినిమాతో అదిరిపోయే క్రేజ్ సంపాదించిన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది.

**కథ గురించి:** జాక్ అలియాస్ పాబ్లో నెరోడా (సిద్దు జొన్నలగడ్డ) చాలా తెలివైన కుర్రాడు. చిన్నప్పటి నుంచి ఏవోవో కావాలని కలలు కంటుంటాడు. కానీ ఏది కూడా రూల్ ప్రకారం చేయడు. తనకంటూ ఒక సేఫరేట్ స్టయిల్ పెట్టుకుంటాడు. తనకి సాధారణమైన పని చేయడం ఇష్టం వుండదు. 'రా' ఏజెంట్ కావాలని అనుకుంటాడు. ఇంటర్వ్యూకి వెళ్తాడు. అయితే జాబ్ వచ్చేలోపే దేశాన్ని కాపాడే ఓ మిషన్ లో భాగంగా ఉగ్రవాదులు వెంటపడతాడు. తీవ్రవాదిని వెదుక్కుంటూ నేపాల్ వెళ్తాడు. తర్వాత ఏం జరిగింది? ఈ కథలో మనోజ్ (ప్రకాష్ రాజ్), రెహ్మాన్ (రాహుల్ దేవ్), అఫ్షాన్ బేగం (వైష్ణవి చైతన్య) ఎవరు? చివరి జాక్ మిషన్ సక్సెస్ అయ్యిందా లేదా? అనేది మిగతా కథ.



# తమ్ముడు వచ్చేస్తున్నాడు

నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'తమ్ముడు'. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 4న విడుదల కానుంది. ఆదివారం దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ డేట్‌ని మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఓ స్పెషల్ వీడియోను కూడా విడుదల చేశారు. ఇక ఈ వీడియో విషయానికొస్తే.. సినిమాలోని ప్రధాన తారలైన స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, సీనియర్ నటి లయ, బేబీ శ్రీరామ్ ఆదిత్య ఒక్కొక్కరుగా దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీరంతా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పేందుకే తన దగ్గరకు వస్తున్నారని శ్రీరామ్ వేణు అనుకుంటారు.కానీ వాళ్లు 'తమ్ముడు' రిలీజ్ ఎప్పుడు? ప్రమోషన్స్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? అంటూ శ్రీరామ్ వేణుపై ప్రశ్నలను సంధిస్తారు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ రీఎంట్రీ ఇస్తున్న లయ.. తన పోస్టర్ కూడా రిలీజ్ చేయలేదని, తనకు రిలీజ్ డేట్ కూడా చెప్పలేదని వాపోతుంది. వారికి ఏం సమాధానం చెప్పాలో తెలీక త్వరలో ఇన్ఫామ్ చేస్తానని పంపించేస్తారు శ్రీరామ్‌వేణు. చివరిలో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ రావడం, శ్రీరామ్‌వేణు బర్త్‌డే కేక్ కట్ చేయడం.. జూలై 4న 'తమ్ముడు' రిలీజ్ అని అనౌన్స్ చేయడంతో వీడియో ముగిసింది. ఈ చిత్రానికి కెమెరా: కేవీ గుహన్, సంగీతం: అజనీష్ లోకనాథ్.



# స్టేజ్‌పై హుషారుగా స్టెప్పులేసిన సమంత..

### -తీవ్ర భావోద్వేగానికి గురైన స్టార్ హీరోయిన్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఇప్పుడు నటిగా, నిర్మాతగా ఇండస్ట్రీలో రాణించే ప్రయత్నం చేస్తుంది. నటిగా మంచి మార్కులు కొట్టేసిన సమంత ఇప్పుడు నిర్మాతగా కూడా అదృష్టం పరీక్షించుకోబోతుంది. ఆమె తాజాగా శుభం అనే చిత్రంలో అతిథి పాత్ర పోషించి, ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. మే 9న ఈ హారర్ కామెడీ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటుంది. 'శుభం' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను వైజాగ్ లో గ్రాండ్ గా నిర్వహించారు. సమంతతో సహా నటీనటులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలన్నీ మంచి విజయం సాధించాయని , ఇది కూడా విజయం సాధిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేసింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొంది. ప్రమోషనల్ కంటెంట్ చూసి హారర్ కామెడీ అని అనిపిస్తుంది కాని, ఇది వేరే సినిమా అంటూ పేర్కొంది. నేను నటించిన 'మజిలీ', 'ఓ బేబీ', 'రంగస్థలం' సినిమా ఈవెంట్స్ ఇక్కడే జరిగాయి. ఇక్కడికి వస్తే సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది అని సమంత అన్నారు .ఇక సమంతని చూసేందుకు చాలా మంది జనాలు వచ్చారు. ఇక తన అభిమానులని అలరించేందుకు శుభం సినిమాలోని పాటకి సమంత స్టెప్పులు వేసింది. సమంతతో పాటు ఈ పాటల నటించిన వారు కూడా తమదైన శైలిలో డ్యాన్స్ చేసి అలరించారు. ఇక ఈ ఈవెంట్‌లో సమంత కాస్త ఎమోషనల్ అయింది. ఈవెంట్ జరుగుతున్న సమయంలో తీవ్ర భావోద్వేగానికి లోనైంది. తన సినీ కెరీర్‌ని తలచుకొని సమంత ఎమోషనల్ కాగా,ఆమెని చూసి ఫ్యాన్స్ కాస్త భావోద్వేగానికి గురయ్యారు. ఇక శుభం చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రీయ కొంతం, శ్రావణి లక్ష్మి లాంటి నటీనటులు నటించారు.



# డార్లింగ్ ప్రభాస్, తో మళ్లీ ?

వెండితెరపై కొన్ని హిట్ పెయిర్స్‌ని ఆడియన్స్ అమితంగా అభిమానిస్తారు. వారి కాంబినేషన్‌ని మళ్లీ మళ్లీ చూడటానికి ఇష్టపడతారు. అలాంటి హిట్ పెయిరే.. ప్రభాస్, అనుష్క. వీరి కలయికకు సక్సెస్ పర్సంటేజ్ ఎక్కువ. 'బాహుబలి' ఫ్రాంచైజీ తర్వాత ఈ జంట మళ్లీ వెండితెరపై కలిసి కనిపించలేదు. వారి కాంబినేషన్‌లో సినిమా వస్తే చూడాలని కోరుకునే ప్రేక్షకులు కోకొల్లలు. వారందరి కోరిక త్వరలో తీరబోతున్నట్టు తెలుస్తున్నది. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ 'స్పిరిట్' అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో దీపిక పదుకొణే కథానాయికగా ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. అయితే.. ఈ కథలో మరో కథానాయికకు కూడా ఛాన్స్ ఉందట. ఆ పాత్రకు సౌత్ స్టార్ హీరోయిన్ అయితే బావుంటుందని సందీప్‌రెడ్డి వంగా భావిస్తున్నారట. పైగా సెకండాఫ్‌లో వచ్చే ఆ పాత్ర కథలో కీలకంగా ఉంటుందని సమాచారం. అందుకే ఈ పాత్రను అనుష్కతో చేయించాలని సందీప్‌రెడ్డి ప్రయత్నాలు మొదలుపెట్టారట. ఇదే నిజమైతే.. ఈ జంటను ఇష్టపడేవాళ్లకు 'స్పిరిట్' ఓ కన్నుల విందే కానున్నదని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492